శైవ క్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సులు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : కార్తీకమాసం సందర్భంగా శైవ క్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం ప్రత్యేక పంచారామ దర్శన యాత్రకు సూపర్ లగ్జరీ బస్సులు నడిపిస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. 27న హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సు నడపనున్నట్లు, ఈ యాత్రలో భక్తులు ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి అమరలింగేశ్వర స్వామి, భీమవరం సోమేశ్వర స్వామి, పాలకొల్లు క్షీరలింగేశ్వరస్వామి, ద్రాక్షారామం భీమేశ్వరస్వామి, సామర్లకోట భీమేశ్వర స్వామి దర్శించుకోవచ్చన్నారు. ఈ యాత్ర బుధవారం సాయంత్రం 6 గంటలకు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రారంభమై గురువారం అన్ని క్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి శుక్రవారం ఉదయం హనుమకొండ చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ.2,300, పిల్లలకు రూ.1,400 అని 94444 ద్వారా లేదా www.tgsrtconline.inలో టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7382855492, 9959226056, 9959226047 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రేణుక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : అండర్-19 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లాల్‌బహదూర్ కాలేజీ ఇంటర్ విద్యార్థి ముసుకు రేణుక ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. రేణుకను కాలేజీ చైర్మన్ భాగ్యనారాయణ, సెక్రటరీ-కం-కరస్పాండెంట్ వినయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, గేమ్స్ కమిటీ సభ్యులు మధుకర్ రావు, రాఘవేందర్‌రెడ్డి, కొత్తపల్లి సుధాకర్, సుచిత్ర అభినందించారు.

'కోచ్ శ్రీధర్‌ను విధుల్లోకి తీసుకోవాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : దశాబ్దానికిపైగా జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులకు కోచింగ్ ఇస్తున్న శ్రీధర్‌ను అకారణంగా తొలగించారని, వెంటనే ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పింగిలి రమేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. క్రీడాకారులు కోచ్ లేక ఇబ్బంది పడుతుంటే జీడబ్ల్యూఎంసీ అధికారులు నెలవారి రుసుం తీసుకుంటూ కోచ్ ఊసే ఎత్తడం లేదన్నారు. జీడబ్ల్యూఎంసీలో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా స్పోర్ట్స్ పర్సన్‌ను నియమిస్తే ఇండోర్ స్టేడియం గాడిలో పడే అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల తనిఖీ

శాయంపేట, నవంబర్ 23 : మండలంలోని పలు పాఠశాలలను పెద్దకోడెపాక కాంప్లెక్స్ హెచ్ఎం మాలోత్ సారయ్య, ఉపాధ్యాయులు శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. గట్లకానిపర్తి ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్, మాందారిపేట ఎంపీపీఎస్‌ను పరిశీలించారు. గట్లకానిపర్తిలో ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్, బోధన తీరుతెన్నులు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. గైర్హాజరైన ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఆర్పీ వంశీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

సంపాదించుకోవచ్చు

★ మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-325695

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లలో తనిఖీలు

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పీ సీఈవో విద్యాలత

హనుమకొండ, నవంబర్ 23 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కేజీబీవీలు, హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు అందించే భోజనంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భోజనం వండే, అందించే ప్రాంతం, వంట పాత్రలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భోజనం, తాగునీరు, పరిశుభ్రత, టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని డీఈవో వాసంతిని ఆదేశించారు.

హాస్టళ్లలో తనిఖీలు..

కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపూర్‌లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను బీసీ వెల్ఫేర్ డీడీ రామ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఆహారం, స్టోర్ రూమ్‌లోని వంట సామగ్రితో పాటు వంట గదిని పరిశీలించారు. హనుమకొండలోని ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అశోక్ కుమార్, తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల కళాశాలను జడ్పీ సీఈవో విద్యాలత తనిఖీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఓగ్లాపూర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పరకాలలోని ఎస్సీ బాలికల పాఠశాల, కళాశాల, హనుమకొండలోని మైనారిటీ బాలుర పాఠశాల, కళాశాలను పరిశీలించా. జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మల్లయ్య వేలేరు మండలంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలను, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శ్రీలత కాజీపేటలోని బీసీ బాయ్స్ హాస్టల్‌తో పాటు హనుమకొండలోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. సమావేశంలో డీఆర్వో వైవీ గణేశ్, డీసీఎస్‌వో కొమురయ్య, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ పాల్గొన్నారు.

30లోగా సర్వే వివరాలు నమోదు చేయాలి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సర్వే వివరాల డాటా ఎంట్రీపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీఎస్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు 23 నుంచి 30వ తేదీ వరకు నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రపరచాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈడీఎం శ్రీధర్ పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కమలాపూర్, నవంబర్ 23 : మండలంలోని శనిగరం గ్రామంలో ద్విచక్ర వాహనం ఢీకొని మాదాసి సదానందం (50) మృతి చెందినట్లు సీఐ హరికృష్ణ శనివారం తెలిపారు. ఈ నెల 18న సదానందం గ్రామంలోని సాంబమూర్తి ఇంటి వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండగా, నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన రాగల రాజు బైక్‌తో ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తమ్ముడు కుమారస్వామి ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

చికిత్స పొందుతూ యువకుడు..

రాజు(ఫైల్)

ఆత్మకూరు : చికిత్స పొందుతూ మండల కేంద్రానికి ఇప్పు రాజు (39) మృతి చెందినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఈ నెల 19న రాజు కాలినడకన ఆత్మకూరు నుంచి గూడెప్పాడ్‌కు వెళ్తుండగా బీరన్న గుడి వద్ద వెనుక నుంచి కోళ్లఫారమ్ వ్యాన్ ఢీకొట్టింది. చికిత్స కోసం వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అందులో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. మృతుడి తమ్ముడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కమలాపూర్, నవంబర్ 23 : మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్ ఆవరణలో పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ శనివారం తెలిపారు. ఉప్పల్‌కు చెందిన మట్ట అశోక్, మట్ట రమేశ్, పోలు రమేశ్ అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా, టాస్క్‌ఫోర్స్‌తో కలిసి పట్టుకున్నట్లు చెప్పారు. 7 క్వింటాళ్ల బియ్యం పట్టుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించి, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ఐనవోలు, నవంబర్ 23 : నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. పున్నేలు, ఒంటిమామిడిపల్లి, వేలేరుల్లో శనివారం పోలీసులు తనిఖీ చేశారు. మండల కేంద్రానికి చెందిన మడిశెట్టి సోమేశ్వర్‌రావు, బొల్లపల్లి రమేశ్, పులి మంజుల కిరాణా దుకాణాల్లో రూ.10 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రానైట్ క్వారీల పరిశీలన

ఐనవోలు, నవంబర్ 23 : మండలంలోని వనమాలకనపర్తి వీరాంజనేయ గ్రానైట్ క్వారీలో గత నెల 26న బీహార్‌కు చెందిన ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ సుబోద్ యాదవ్(36) మృతి చెందాడు. కాగా, 28 రోజుల తర్వాత ఎట్టకేలకు మైనింగ్ శాఖ ఆర్ఐ చంద్రకళ, తహసీల్దార్ విక్రమ్‌కుమార్‌తో కలిసి శనివారం గ్రానైట్ క్వారీలను పరిశీలించారు. పర్మిషన్ల పత్రాలను అడుగగా 8 క్వారీలకు రెండు క్వారీల యజమానులు మాత్రమే పత్రాలు చూపించినట్లు అధికారులు తెలిపారు. క్వారీల హద్దులను సోమవారం పరిశీలించనున్నట్లు తహసీల్దార్ చెప్పారు. ఎంఆర్ఐ మల్లయ్య, వీఆర్ఏ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు సాయిబాబా సంస్మరణ సభ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ఘంటా రామ్‌రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, నాయకులు కుమారస్వామి, శంకర్‌నారాయణ, రామబ్రహ్మం, దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, రాజమహ్మద్, సాయిని నరేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, నవంబర్ 23 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధి న్యూ బస్టాండ్ రోడ్డు, హనుమకొండ ఏరియాల్లో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

ధర్నా చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులు

బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, నవంబర్ 23 : ట్రాన్స్‌కో వరంగల్ సర్కిల్‌లోని నర్సంపేట 132 కేవీలో గ్రేడ్-1 కార్మికుడు కృష్ణ ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీవీఏసీ జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం ములుగు రోడ్డులోని సబ్‌స్టేసన్ ఎదుట రాష్ట్ర కమిటీ చైర్మన్ ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆర్టిజన్స్ ధర్నా నిర్వహించారు. బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు, ఫైనాన్స్ సెక్రటరీ సదానందం మాట్లాడుతూ కృష్ణతో అధికారులు పెయింటింగ్ చేయిస్తున్న క్రమంలో ప్రమాదం జరిగిందని, ప్రస్తుతం యశోద దవాఖానలో మృత్యువుతో పోరాడుతున్నాడన్నారు. కార్మికుడిని భయపెట్టి పెయింటింగ్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే, మూడు నెలల కింద 132 కేవీ ధర్మసాగర్ సబ్ స్టేషన్‌లో జరిగిన ప్రమాదంలో గ్రేడ్-2 ఆర్టిజన్ రాజ్‌కుమార్ వెన్నుపూస విరిగిందని, ప్రస్తుతం జీతం లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాడని, అతడికి జీతంతోపాటు ఫిజియోథెరపీ ఖర్చులూ యాజమాన్యమే భరించాలన్నారు. వరంగల్ జేఏసీ చైర్మన్ ఐలయ్య, కన్వీనర్లు కందికొండ వెంకటేశ్, రాజన్న, నాయకులు శివానందమూర్తి, వడ్డేపల్లి శ్రీనివాస్, ఆనంద్, జయచందర్, రాజేశ్, సృజన, శ్రీలక్ష్మి, కల్యాణి, శ్రీకాంత్, శివ, బాలాజీ పాల్గొన్నారు.

యువతతో ఓటు నమోదు చేయించాలి

రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఐషా మస్రత్ ఖానం

కాజీపేటలో అధికారులకు సూచనలు ఇస్తున్న ఐషా మస్రత్ ఖానం

కాజీపేట/ఆత్మకూరు, నవంబర్ 23 : యువత ఓటు నమోదుకు ప్రాముఖ్యత చూపడం లేదని, ఎన్నికల అధికారులు వారికి అవగాహన కల్పించి, ఓటు నమోదు చేయించాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఐషా మస్రత్ ఖానం సూచించారు. కాజీపేటలోని బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, నమోదు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఓటరు నమోదు రిజిస్టర్, రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. మొబైల్‌లో హెల్ప్‌లైన్ యాప్ ద్వారా నమోదు, జాబితాలో అభ్యంతరాలు, సవరణ చేసుకోవచ్చన్నారు. వివరాలకు 1950 ట్రోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ భావ్‌సింగ్, ఆర్ఐలు శివకుమార్, కృష్ణమూర్తి, మెప్మా ఆర్పీలు పద్మ, ఈశాన్య, స్వరూపరాణి పాల్గొన్నారు. అలాగే, ఆత్మకూరు మండలం గూడెప్పాడ్‌లో ఏర్పాటు చేసిన 107, 108 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఓటరు నమోదు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఎన్‌సీసీ కెడెట్ల సేవలు దేశానికి అవసరం'

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ వెంకన్న

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : కళాశాల స్థాయి నుంచే ఎన్‌సీసీలో చేరి క్రమశిక్షణతో ఎదిగి విద్యార్థుల సేవలు మన దేశానికి ఎంతో అవసరమని మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న అన్నారు. ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా పింగిళి డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మానవ అక్రమ రవాణా, సంఘ విద్రోహక శక్తులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీడబ్ల్యూసీ సభ్యుడు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ.. జీవితంలో ఎలాంటి ఘటనలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో గమ్యంవైపే పయనించాలన్నారు. ప్రిన్సిపాల్ మురళీధర్, ఎన్‌సీసీ ఇన్‌చార్జి సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అకాడమిక్ కో ఆర్డినేటర్ అరుణ పాల్గొన్నారు.

ఎర్రగట్టు గుట్ట గురుకుల పాఠశాలలో..

హసన్‌పర్తి : ఎర్రగట్టుగుట్ట సమీపంలోని గురుకుల పాఠశాల (టీఏస్ఆర్‌జేసీ)లో ఎస్సీసీ డే వేడుకలను గర్ల్స్ బెటాలియన్ కమాండర్ కల్నర్ రవీంద్రకుమార్ రవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రేవతీ ప్రభాకరన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి ఎర్రగట్టు గుట్ట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విలువలను ప్రతిబింబిస్తూ పోస్టర్‌ను తయారు చేశారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి, నీరు పోశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నత్తనడకన ఇంటింటి కుల సర్వే

వరంగల్, నవంబర్ 23 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటి సమగ్ర ఆర్థిక, కుల సర్వే నత్తనడకన సాగుతోంది. గ్రేటర్‌లో మొత్తం 2,40,037 గృహాల సర్వే లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1,85,745 గృహాల్లో మాత్రమే సర్వే చేశారు. ఇంకా 54,292 గృహాల్లో సర్వే చేయాల్సి ఉంది. మధ్యాహ్నం నుంచి మొదలుపెడితే రాత్రి వరకు కేవలం 10 ఇళ్లు కూడా సర్వే చేయలేక పోతున్నామని ఎన్యుమరేటర్లు వాపోతున్నారు. గ్రేటర్‌లో మరో మూడు, నుంచి నాలుగు రోజులు పట్టే అవకాశముందని చెబుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో వాసంతి

28 నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శణి(డీఎల్‌బీవీపీ)-2024, ఇన్‌స్పైర్ అవార్డుల మూల్యాంకనం, ప్రాజెక్టు ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈవో వాసంతి తెలిపారు. శనివారం డీఈవో కార్యాలయంలో జరిగిన హెచ్ఎం సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. రెండు ప్రదర్శనలకు హనుమకొండ ప్రశాంత్‌నగర్ తేజస్వీ ఉన్నత పాఠశాల వేదిక కానున్నదన్నారు. సుస్థిర భవిష్యత్, ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు అనే అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహిస్తామని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి తెలిపారు.

నేడు ఉచిత ధ్యాన శిక్షణ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్(పీఎస్ఎస్ఎం) ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ కాపువాడలోని వాయుపుత్రధ్యాన మందిరంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ అగ్గి భీమయ్య ఉచిత ధ్యాన శిక్షణ ఇస్తారని పీఎస్ఎస్ఎం కార్యదర్శి రామ్మూర్తి తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చని, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని తెలిపారు. వివరాలకు 9989615456, 9959881567 నంబర్లలో సంప్రదించాలన్నారు. అధ్యక్షుడు ఆనందాలియా, రవీందర్, కృష్ణ, లత, రాధిక, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

హనుమకొండ, నవంబర్ 23 : వచ్చే ఏడాది నిర్వహించనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. 11 మండలాల పరిధిలో 4,424 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఈ నెల 6 వరకు ఫారం 19 ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి శనివారం ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేశారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 25లోగా అభ్యంతరాలను పరిశీలించి డిసెంబర్ 30న తుది జాబితాను వెల్లడిస్తారు. జిల్లాలోని మొత్తం 4424 మంది ఉపాధ్యాయ ఓటర్లలో 2,503 మంది పురుషులు, 1921 మంది మహిళలు ఉన్నారు. ఈ నెల 6 వరకు 5,596 మంది దరఖాస్తు చేసుకోగా, 1172 దరఖాస్తులు రిజెక్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోకి జిల్లాలోని హనుమకొండ, కాజీపేట, ఐనవోలు, హసన్‌పర్తి, వేలేరు(ఎర్రబెల్లి, కన్నారం గ్రామాలు మినహాయించి), ధర్మసాగర్, పరకాల, ఆత్మకూరు, దామెర, నడికూడ మండలాలు వస్తాయి. అలాగే, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్‌తోపాటు వేలేరు మండలంలోని ఎర్రబెల్లి, కన్నారం గ్రామాలు మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోకి రానున్నాయి. ఈ మండలాల పరిధిలో 140 మంది ఓటర్లు ఉన్నారు.

'హామీల అమలులో కేంద్రం విఫలం'

ధర్మసాగర్, నవంబర్ 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హామీలను నేరవేర్చడంలో విఫలమైందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్ అన్నారు. శనివారం పెద్దపెండ్యాలలో సంఘం జిల్లా అధ్యక్షుడు మంచాల తిరుపతి అధ్యక్షతన సంఘం 3వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. సమావేశంలో నాయకులు లింగారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, ఎల్లేశ్, భిక్షపతి, రాజయ్య, రాజమణి పాల్గొన్నారు.

26న ఉపాధి పనులు చేపట్టాలి

ఆత్మకూరు, నవంబర్ 23 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26న ఉపాధి పనులు చేట్టాలని పంచాయతీ అధికారులకు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలాఖరులోగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలన్నారు. ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము పాల్గొన్నారు.

గంటలోనే ఇల్లు గుల్ల చేశారు..!

- ప్రశాంత్ నగర్‌లో భారీ చోరీ
- 34 తులాల బంగారు ఆభరణాలు అపహరణ

ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

కాజీపేట, నవంబర్ 23 : దవాఖానకు వెళ్లి వచ్చిన గంటలోపే దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన కాజీపేట ప్రశాంత్‌నగర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. 61వ డివిజన్ ప్రశాంతనగర్‌లోని దావా కిశోర్ కుటుంబ సభ్యులతో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి అతడి భార్య దవాఖానకు వెళ్లడంతో కిశోర్ ఇంటికి తాళం వేసి, పిల్లలను ట్యూషన్ నుంచి తీసుకురావడానికి వెళ్లారు. రాత్రి 8.30 గంటల సమయంలో కిశోర్ భార్య ఇంటికి రావడంతో తాళం పగులగొట్టి ఉంది. వెంటనే కిశోర్‌కు ఫోన్ చేసి చెప్పగా ఇంటికి చేరుకుని చూడడంతో బీరువా తాళం పగులగొట్టి ఉంది. అందులోని 34 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కాజీపేట ఏసీపీ తిరుమల్, సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగారు. సంఘటన స్థలానికి వెళ్లి సీఐ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్, డాగ్‌స్కాడ్‌తో నిందితుల ఆచూకీ కోసం ప్రయత్నించారు. క్లూ టీం సిబ్బంది తాళంతో పాటు బీరువాపై ఉన్న నిందితుల ఆనవాళ్లను సేకరించారు. కాలనీలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితులు ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాన్ని ఉపయోగించినట్లు గుర్తించారు. నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. కాగా బాధితుడు కిశోర్ మాత్రం ఇంట్లో వెండి, బంగారు అభరణాలు ఇంకా 20 తులాల వరకు ఎత్తుకుపోయారని చెబుతున్నాడు. గంట వ్యవధిలోనే తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి, దొంగలు పరారీ కావడం నగరంలో చర్చనీయాంశమైంది.

ప్రశంసా పత్రాలు అందుకుంటున్న పోలీసు అధికారులు

పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు

సుబేదారి, నవంబర్ 23 : వరంగల్ కమిషనరేట్ ప